# GOVERNMENT DEGREE COLLEGE
## URAVAKONDA - 515 812
(Accredited by NAAC with B Grade)
Affiliated to S K. University, Ananthapuramu

**BLOOD DONATION PROGRAMME ON THE ACOUNT OF POLICE COMMEMORATION DAY ON 17-10-2019.**





# RRC & NSS Conducted Medical Camp on 18-04-2022











# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

-పరీక్షలు నిర్వహించి సూచనలు చేసిన దంత వైద్యులు డాక్టర్ ఎస్.హర్షవర్ధన్

విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న దంత వైద్యులు డాక్టర్ ఎస్.హర్షవర్ధన్

ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన వైద్య శిబిరంలో పట్టణానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ హర్షవర్ధన్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంత సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి నోటి పరిశుభ్రతను పాటించాలని, కనీసం రోజుకి రెండు సార్లైనా పళ్ళు తోముకోవాలని, రోజుకి ఒకసారైనా ఫ్లాస్సింగ్ చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తే దంతక్షయాన్ని ఎదుర్కొనే పరిస్థితులు ఉండవన్నారు. పాడైపోయిన పళ్ళను పూర్వ స్థితికి తీసుకురావడానికి నేడు అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Tue, 19 April 2022
https://epaper.vaartha.com/c/67519230

**Conducted awareness programme on Blood Donation and Blood Donated Camp on 22-04-2022**







"NOT ME - BUT YOU"
Govt. Degree College, Uravakonda.
Red Ribbon Club and NSS – I & II
Awareness Program and Blood Donation Camp
On
22-04-2022


"NOT ME - BUT YOU"
National Service Scheme
Govt. Degree College,
Uravakonda.


"NOT ME - BUT YOU"
Govt. Degree College, Uravakonda.
Red Ribbon Club and NSS – I & II
Awareness Program and Blood Donation Camp
On
22-04-2022


GOVERNMENT DEGREE COLLEGE, URVAKONDA
ESTD : 1980
CAMPUS : 12 ACRES
BUILT UP AREA : 2250 SM
CLASS ROOMS : 08
LABS : 04
ISO 9001 : 2015


GOVERNMENT DEGREE COLLEGE, URAVAKONDA
ESTD : 1980
CAMPUS : 12 ACRES
BUILT UP AREA : 2250 SM
CLASS ROOMS : 08
LABS : 04








GOVT . DEGREE COLLEGE
URAVAKONDA
Serve For Humanity
YRC
GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7M2+V6W, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934836°
Long 77.250451°
22/04/22 11:46 AM


National Service Scheme
Govt. Degree College
Mali
Nigeria
Google
GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7M2+V6W, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934651°
Long 77.250631°
22/04/22 10:21 AM


INDIAN RED CROSS SOCIETY
District Branch Ananthapuramu
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి
GOVT . DEGREE COLLEGE
URAVAKONDA
Dept. of
Zoology






GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7M2+V6W, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934572°
Long 77.250648°
22/04/22 12:34 PM
Google


GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7M2+V6W, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934502°
Long 77.250741°
22/04/22 12:36 PM
Google


GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7M2+V6W, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934631°
Long 77.250686°
22/04/22 12:35 PM
Google




INDIAN RED CROSS SOCIETY
District Branch Ananthapuramu
GOVT . DEGREE COLLEGE
URAVAKONDA
Serve For Humanity
YRC
Youth


INDIAN RED CROSS SOCIETY
District Branch Ananthapuramu
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి
అనంతపురము జిల్లా శాఖ
Dept. of
Zoology


BLOOD BAG




"NOT ME - BUT YOU"
Govt. Degree College, Uravakonda.
GOVT. DEGREE COLLEGE
INTERVIEW SKILLS




RED CROSS
INDIAN
SOCIETY
INDIAN RED CROSS SOCIETY
GOVT . DEGREE COLLEGE
URAVAKONDA
Dept. of
Zoology

v

# రక్తదానం ప్రాణదానంతో సమానం..!

**-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ పాటిల్ భారతి**



రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ పాటిల్ భారతి

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ పాటిల్ భారతి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, యూత్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) అనంతపురం విభాగం సహకారంతో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగగా ఆమెతోపాటు ఐఆర్‌సీఎస్ జిల్లా కార్యదర్శి జి.మోహనకృష్ణ, విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥ జి.జనార్ధనరెడ్డి, ప్రభుత్వ సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాటిల్ భారతి మాట్లాడుతూ ఐఆర్‌సీఎస్ ఆవిర్భావం, సేవలు, రక్తదానం ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థుల్లో రక్తదానం చేయడంపై ఉండే అపోహలను తొలగిస్తూ తన కుమార్తె సైతం ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తుందని వివరించారు. మహిళలు సైతం నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చుని పిలుపునిచ్చారు. మోహన కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రక్తదానం ఆవశ్యకతను వివరిస్తూ రక్తదాతలకు కుల, మత, వర్ణ విభేదాలు లేవని వివరించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥జి.జనార్ధనరెడ్డి , డాక్టర్ సి.ఎర్రిస్వామి మాట్లాడుతూ రక్తదానం చేయడానికి విద్యార్థులు అందరికంటే ముందుండాని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అన్న భావాన్ని అలవర్చుకోవాలని, రక్తదానం వ్యక్తి ప్రాణాలు కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రక్తదాన శిబిరంలో నలుగురు అధ్యాపకుల తోపాటు 35 మంది విద్యార్థులు రక్తదానం చేయగా 100 మంది విద్యార్థుల కు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రాబోవు రోజుల్లో విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచి సంయుక్తంగా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైఆర్‌సీ కోఆర్డినేటర్ నాగజ్యోతిర్మయి, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, కె.హనుమంతరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Sat, 23 April 2022
https://epaper.vaartha.com/c/67602754

# విద్యార్థులు రక్తదాన ప్రాధాన్యత గుర్తించాలి

**ఉరవకొండ:** విద్యార్థులు రక్తదాన ప్రాధాన్యతను గుర్తించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీలు సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాపు భారతి మాట్లాడుతూ విద్యార్థులు అపోహాలు వీడి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బాలికలు కూడా రక్తదానం చేయవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దాదాపు 40 మంది విద్యార్థులతో పాటు అధ్యాపకులు రక్తదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ కార్యదర్శి మోహన్‌కృష్ణ, డాక్టర్ జి.జనార్దన్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎర్రిస్వామి రెడ్డి, వైఆర్‌సీ కోఆర్డినేటర్ నాగజ్యోతిర్మయి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరాముడు, ఎన్ఎ అల్తాఫ్, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.



**రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న కాపు భారతి**

సాక్షి అనంతపురం
Sat, 23 April 2022
https://epaper.sakshi.com/c/67604194



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** అత్యవసరంలో రక్తదానం ప్రాణదానంతో సమానమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, రాయదుర్గం కేటీఎస్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్, కళాశాల యూత్ రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆరోగ్యంగా ఉన్న మనిషి ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయొచ్చని చెప్పారు. శిబిరంలో 40 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మోహన్‌కృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు ఎర్రిస్వామిరెడ్డి, కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ సమన్వయకర్త నాగజ్యోతిర్మయి, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు అల్తాఫ్, వెంకటరాముడు, అధ్యాపకులు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న యువకులతో రెడ్‌క్రాస్ సొసైటీ
జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి తదితరులు

## Field Trip by RRC to Government Hospital on 29-08-2022










**NSSVolunteersparticipated and donated bloodinblooddonationcampconducted by Lion Club, Uravakondaon01-10-2022**







URAVAKONDA
Serve For Humanity
VERNMENT DEGR
EGE, URAVAKONDA




Serve For Humanity
GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7Q4+H9M, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.939363°
Long 77.255629°
01/10/22 11:09 AM
Google


realme
Shot on realme 6




The International Association Of Lions Clubs
LIONS CLUB OF URAVAKONDA
THE INTERNATIONAL ASSOCIATION OF LIONS CLUBS
Dist. 316-J
రక్త దాన శిబిరం
Please
Donate
Blood
President
GOVT . DEGREE COLLEGE
URAVAKONDA
Serve For Humanity


ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
అనంతపురము జిల్లా శాఖ
రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్
BLOOD DONATION CAMP
రక్తదాన శిబిరము
GIVE THE GIFT OF LIFE DONATE BLOOD


ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
అనంతపురము జిల్లా శాఖ
రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్
BLOOD DONATION CAMP
రక్తదాన శిబిరము





4:39 PM



Shiva Krishna
Sr Reporter, మన అనంతపురం
way2news
Uravakonda (M)

**ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం**

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని జాతీయ సేవా పథకం, స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి వెంకటరాముడు, ఎన్ ఎ అల్తాఫ్, మరియు ఆర్ఆర్ సి కోఆర్డినేటర్ నాగజ్యోతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

57m ago / 2 of 20 Stories

1 0 0

# రక్తదానం వెలకట్టలేనిది..అది ప్రాణదానంతో సమానం..!

**-లయన్స్‌క్లబ్ రక్తదాన శిబిరంలో సీఐలు వి.హరినాథ్, బి.శేఖర్**



రక్తదానాన్ని పరిశీలిస్తున్న అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త : రక్తదానం వెలకట్టలేనిదని అత్యవసర పరిస్థితుల్లో ఎందరో ప్రాణాలను నిలబెడుతుందని ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, రూరల్ సీఐ బి.శేఖర్ పేర్కొన్నారు. ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 49 మంది స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. దాతల నుండి సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేకరించి అనంతపురంలోని రక్త నిలువ కేంద్రానికి తరలించింది. అంతకుముందు క్లబ్ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున అధ్యక్షతన జరిగిన రక్తదాన శిబిరం ప్రారరంభోత్సవ కార్యక్రమానికి సీఐలతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేకాధికారి లక్ష్మణ్‌ప్రసాద్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అత్యవసరంగా వివిద ఆపరేషన్ల సమయంలో, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు రక్త ఎక్కించాల్సి వచ్చినపుడు రోగి బ్లడ్ గ్రూపుకు సంబంధించిన రక్తంను దాతల నుండి లేదా బ్లడ్ బ్యాంకుల నుండి కొనగోలు చేసి ఎక్కించడం జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరంలో స్థానిక ప్రభుత్వ, మహాత్మా డిగ్రీ కళాశాలల వలంటీర్లు స్వచ్ఛంధంగా పాల్గొని శిబిరం విజయవంతానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున, కోశాధికారి టెక్కే నజీర్ సాబ్ రీజినల్ కో ఆర్డినేటర్ టి.గణేష్‌బాబు, ప్రతినిధులు యేళ్ల ప్రభాకర్‌నాయుడు, యం.సి.నాగభూషణ, రెడ్డిమాసి సత్యనారాయణ, యం.సి .జయకృష్ణ, బి.క్రిష్ణమోహన్, గంగాధర్, ఇంద్రావతి సురేంద్ర పాల్గొన్నారు.



కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

## ఉమ్మడి అనంతపురం

### రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్**



కదిలించేవార్త-విడపనకల్

అవసరంలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ పేర్కొన్నారు.ఉరవకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్,రెడ్ క్రాస్ సంస్థ ఎస్ఓడి డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సప్తగిరి మల్లికార్జున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామం అన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా అవసరంలో ఉన్న వారికి అవకాశం ఉన్నంతవరకు తన శక్తి మేరకు సేవా కార్యక్రమాలు చేపడతారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు.రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు.రక్తదానం చేయడం ద్వారా ఆపదలో,అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి ముఖ్యంగా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు,ప్రమాదాలకు గురైన వారికి మనకు తెలియకుండానే మనం సహాయం చేసిన వారవుతామన్నారు.రక్తదాన శిబిరం కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ ప్రజాశక్తి రిపోర్టర్ వెంకటేశులు రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్,రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు,ప్రభుత్వ,ప్రైవేట్ మహాత్మా డిగ్రీ కళాశాల అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు, లయన్స్ క్లబ్ కార్యదర్శి. లక్ష్మీనారాయణ,ట్రెజరర్ నజీర్, కార్యవర్గ సభ్యులు గణేష్ బాబు,ప్రభాకర్ నాయుడు,నాగభూషణ,నాగేశ్వర్ రావు,విక్రమ్,సురేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

వార్త

## జెకె ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత ఇంటెన్సివ్ తరగతులు

**- యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త
అనంతపురం నగరంలో మహిళా పారిశ్రామిక వేత్త జెకె వేద ఫౌండేషన్‌చైర్మన్ జ్యోతి ఏర్పాటు చేసిన జెకె ఇండస్ట్రీస్ అరేక ఉత్పత్తుల యూనిట్‌లో మొదటి సారిగా ఒక నెల రోజుల పాటు 101 మంది విద్యార్థులకు గత వారం రోజులుగా ఇంటెన్సివ్ శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ, ఉరవకొండ ప్రభుత్వ కళాశాల శిక్షణ తరగతుల పర్యవేక్షణ చేయుటకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యం అంటేనే ఆసుపత్రి, ఆపద అంటేనే పోలీస్ శాఖ, న్యాయం కోసం అంటేనే కోర్టులు గుర్తొచ్చి నటుగానే పరిశ్రమలు, స్వయం ఉపాధి అంటేనే జిల్లా పరిశ్రమల శాఖ గురు రావాలని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా వీరంతా చదువు పూర్తి కాగానే కేవలం ఉద్యోగం కోసమే కాకుండా ఉత్సాహవంతులు, పరిశ్రమల ఏర్పాటు, స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నం చేయాలని, ఇందుకు స్పూర్తిగా జెకె ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసిన మహిళా పారిశ్రామిక వేత్త జ్యోతి స్పూర్తిగా తీసుకుని మరింత మంది ధైర్యంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. జెకె ఇండస్ట్రీస్ అధినేత జ్యోతి మాట్లాడుతూ.. మంచి భవిష్యత్తు కోసం సమయం వృథా కాకుండా, చదువుకుంటూనే ఉపాధి, పరిశ్రమలవైపు యువత ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి డిఐసి అధికారి కళాశాల ప్రిన్సి పాల్ డా.రామకృష్ణ, అతిథులు, అధికారులకు ప్రణయ్ స్వాగతం పలుకగా, ప్రజ్వలిత ధన్యవాదాలు తెలిపారు. వీరితోపాటు కళాశాల లెక్చరర్ భవాని, ఎస్ఎల్‌వి ఇంజినీరింగ్ వర్క్స్ యాజమాని వేణు, విద్యార్థిని విద్యార్థులు, యూనిట్ సిబ్బంది మణెమ్మ, రామాంజి పాల్గొన్నారు.

Date: 01/10/2022, Edition: Ananthapuram(Ananthapur Dist), Page: 3
Source : https://epaper.vaartha.com/

**NSSVolunteersparticipatedinblooddonationcampon21-12-2022**






TEAM SPIRIT


NSS
NSS
NSS

**Govt Degree College, Uravakonda Alumni B.Vamsi received award from Indian Red Cross Society & Apadbandhava Trust on 14-06-2023**






# రక్తదాతలకు పురస్కారం అంకితం

## ఆపద్బాంధవ ట్రస్ట్ టీం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : భవిష్యత్తులో ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్తదానంతో పాటు మరిన్ని సామాజిక సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు రక్తదాత వంశీ తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అనంతపురం ఐఎంఏ భవనంలో జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాతల పురస్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు వంశీ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డి ఎం హెచ్ ఓ వీరబ్బాయి, అడిషనల్ చైర్మన్ జేమ్స్, జిల్లా చైర్మన్ కాపు భారతి, గుంతకల్ ఆర్డీవో రవీంద్ర, మాజీ శాసనమండలి సభ్యులు వెన్నపూసల రవీంద్రారెడ్డి చేతుల మీదుగా ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు వంశీ పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారాన్ని మా సమస్త ద్వారా రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.




అనంతపురం జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news way2.co/w2sw6j

**ఉరవకొండ కళాశాల పూర్వ విద్యార్థికి రెడ్ క్రాస్ సొసైటీ పురస్కారం**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అనంతపురం ఐఎంఎ హాల్లో జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందించిన పురస్కారం ఉరవకొండ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి ఆపద్భాందవ ట్రస్ట్ టీం  సభ్యులు వంశీ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎంహెచ్ఓ విరప్ప, అడిషనల్ చైర్మన్ జెమ్స్, జిల్లా చైర్మన్ కాపు బారతీ, గుంతకల్లు ఆర్డీఓ, మరియు మాజీ ఎమ్మెల్సీ వెన్నె పూసల రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

05:52 pm,14th Jun 2023